## గనుల తవ్వకాలు నిలిపివేయాలి



వివరాలు మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
శనివారం | 24 అక్టోబరు, 2026 | పేజీలు : 08

# కరీంనగర్‌ను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

### కలెక్టర్ చిత్రా మిశ్రా





**ప్రజాపక్షం/కరీంనగర్:** విద్యార్థులు, యువత భవిష్యత్తును మత్తు పదార్థాలు ఛిద్రం చేయకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లాను డ్రగ్స్, గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, నిరంతర నిఘా, విస్తృత తనిఖీలు, అవగాహన కార్యక్రమాలతో పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మత్తు పదార్థాల సరఫరా, విక్రయం, వినియోగంపై ఏమాత్రం నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, డిఆర్ఒస్వామి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. జిల్లాలో ఇప్పటివరకు నమోదైన కేసులు, నిర్వహించిన తనిఖీలు, మత్తు పదార్థాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, బాధితులకు అందిస్తున్న వైద్య సేవలపై కలెక్టర్ సమీక్షించారు. వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి మాదకద్రవ్యాల దుష్పరిణామాలను వివరించాలన్నారు. విద్యార్థుల్లో చైతన్యం పెంచేందుకు పాఠశాలల్లో ప్రహరీ క్లబ్‌ల ఏర్పాటు చేస్తున్నట్లు విద్యాశాఖ అధికారులు సమావేశంలో వివరించారు.

#### సరఫరాదారులపై నిరంతర నిఘా..

డ్రగ్స్ సరఫరా చేసే వ్యక్తులు, విక్రయదారులు, వినియోగదారులను గుర్తించేందుకు పోలీసులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యాసంస్థలు, మెడికల్ షాపులు, బస్టాండ్ల పరిసరాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ఇతర ప్రాంతాల నుంచి జిల్లాలోకి మత్తు పదార్థాలు చేరకుండా తనిఖీలు ముమ్మరం చేయాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై సమాచారం సేకరించి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సాధారణ చాక్లెట్ల ముసుగులో గంజాయి చాక్లెట్లను విక్రయించే ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని అధికారులు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. డ్రగ్స్ రహిత కరీంనగర్ లక్ష్యాన్ని సాధించేందుకు పోలీసు, ఎక్సైజ్, విద్యా, వైద్య ఆరోగ్యశాఖలతో పాటు అన్ని ప్రభుత్వ విభాగాలు బాధ్యతగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

#### రోడ్డు భద్రతా నిబంధనలు పాటించడం ప్రతీ ఒక్కరి బాధ్యత

రోడ్డు ప్రమాదాలు ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపుతున్నాయని, విలువైన ప్రాణాలను కాపాడేందుకు రహదారి భద్రతా నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. ప్రమాదాల నివారణకు రహదారులపై తరచుగా తనిఖీలు నిర్వహిస్తూ, ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి అవసరమైన మరమ్మతులు, భద్రతా చర్యలు వెంటనే చేపట్టాలని సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఒ స్వామి, రహదారులు–భవనాలు, రవాణా, ఆర్‌టిసి, పోలీస్, వైద్య ఆరోగ్య, మున్సిపల్, జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. ప్రధాన రహదారులపై అధికారులు తరచుగా తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి, వాటికి గల కారణాలను విశ్లేషించి తగిన నివారణ చర్యలు చేపట్టాలని

తరువాయి 2 లో...

## వెల్గి ఆశ్రమ బడిలో బోసిపోయిన తరగతులు

### బడి తెరిచినా రాని పిల్లలు.. ముగ్గురే మాస్టర్లు
### చదువుకోవాల్సిన చేతుల్లో చీపుర్లు
### పట్టించుకోని యంత్రాంగం



**ప్రజాపక్షం /వాంకిడి:** పాఠశాలలు పునఃప్రారంభమైనా వెల్గి ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల హాజరు అంతంతమాత్రంగానే ఉండటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వాంకిడి మండలంలోని తెలంగాణ ప్రభు త్వ గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో శుక్రవా రం కేవలం పది మంది విద్యార్థులే తరగతులకు హాజరయ్యారు. పాఠశాలలో ముగ్గురు ఉపాధ్యాయులు మాత్రమే విధుల్లో కనిపించారు. ఇంతటి దుస్థితికి తోడు పాఠశాలకు వచ్చిన కొద్దిమంది విద్యార్థులతో సైతం చీపుర్లు పట్టించి శుభ్రత పనులు చేయిస్తుండటం తీవ్రకలకలం రేపుతోంది.

**బోసిపోయిన తరగతులు.. విద్యాబోధన గాలికి**

గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాల్సిన ఆశ్రమ పాఠశాలలో ఇంత తక్కువ సంఖ్యలో విద్యార్థులు రావడానికి గల కారణాలను అధికారులు గుర్తించాల్సి ఉంది. బడులు తెరిచిన నేపథ్యంలో విద్యార్థులందరూ తరగతులకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా చర్యలు చేపట్టాలి. ఉపాధ్యాయుల హాజరు, బోధనా కార్యకలాపాల పర్యవేక్షణపై ఉన్నతాధికారులు తక్షణమే దృష్టి సారించాల్సిన అవసరం ఏర్పడింది.

**చదువుల గుడిలో చాకిరీ పనులు.. కలెక్టర్ ఆదేశాలు కాగితాలకే పరిమితమా?**

పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం అవసరమే అయినప్పటికీ, విద్యార్థులతో స్వయంగా చీపుర్లు పట్టించి శుభ్రత పనులు చేయించడంపై విచారణ జరపాల్సి ఉంది. విద్యార్థుల చదువుకు ఆటంకం కలగకుండా పాఠశాల ఆవరణ పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల ల్లో విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల విధుల నిర్వహణ, విద్యాబోధన పై సంబంధిత గిరిజన సంక్షేమ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్ష ణ చేపట్టాల్సి ఉంది. వెల్గి ఆశ్రమ పాఠశాలలో నెలకొన్న పరిస్థితులపై ఉ న్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి వాస్తవాలను నిర్ధారించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప ర్యవేక్షణ జరుగుతోందా లేదా అన్నదానిపై స్పష్టతనిచ్చి విద్యార్థులకు నాణ్యమైనవిద్యాబోధనఅందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ప్రతీ పనికి గడువు విధించి పనుల్లో వేగం పెంచాలి



### కలెక్టర్ గరిమ అగ్రవాల్

**ప్రజాపక్షం/వేములవాడ:** శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనుల్లో భాగంగా ప్రతి దానికి గడువు విధించాలని, నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ (విటిఎడిఎ) ఆధ్వర్యంలో రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు, అన్నదాన సత్రం, బద్ది పోచమ్మ ఆలయం, 80 ఫీట్ల రోడ్డు నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రతి పనికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకొని అధికారులకు సూచనలు చేశారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ. శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం విస్తరణ, అభివృద్ధి పనులను అధికారులు సమన్వయంతో త్వరితగతిన పూర్తి పని చేయాలని సూచించారు. బద్దిపోచమ్మ ఆలయ విస్తరణ పనులను ప్రణాళిక ప్రకారం వేగవంతంగా పూర్తి చేయాలని, కార్మికుల సంఖ్య మరింత పెంచాలని ఆదేశించారు. రాజన్న ప్రధాన ఆలయం నుంచి తిప్పాపూర్ బ్రిడ్జి వరకు చేపడుతున్న 80 ఫీట్ల రహదారి విస్తరణ పనులు గడువు లోగా పూర్తి చేయాలని, విద్యుత్ టవర్లు తదితర పనులు చేపట్టాలని సూచించారు. గుడిచెరువు బండ్ పార్క్‌లో టాయిలెట్ల నిర్మాణం, నిర్వహణ తదితర అంశాలపై వేములవాడ మున్సిపల్ అధికారులకు సూచనలు చేశారు.పరిశీలనలో ఆలయ ఇఒరమాదేవి, ఆర్‌డిఒకె.ఎస్ బి కుమారి, ఆర్ అండ్ బి ఇఇ భీమ్లానాయక్, ఎన్ పిడిసిఎల్ ఎస్ఇ శ్రీనివాస్, ఆలయ ఇఇ రాజేష్, ఆర్ అండ్ బి డిఇ శాంతయ్య, మున్సిపల్ కమిషనర్ లోకేష్, తహసీల్దార్ జయంత్, వి టిఎడిఎ, పర్యాటక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ మండల అధ్యక్షుడిగా అభిషేక్

ప్రజాపక్షం / గన్నేరువరం : గన్నేరువరం మండలంలోని మైలారం గ్రామానికి చెందిన గువ్వ అభిషేక్ ముదిరాజ్ తెలంగాణ రక్షణ సేన పార్టీ మండల అధ్యక్షుడిగా నియమితులయ్యారు. తన నియామకానికి సహకరించిన చేన్నమల్ల చైతన్యకు అభిషేక్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గన్నేరువరం మండలంలో టిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయడంతోపాటు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని అన్నారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# వ్యాసరచన పోటీలు



ప్రజాపక్షం / కొత్తపల్లి : పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో పోలీస్ అధికారులు, సిబ్బందికి రెండు కేటగిరిలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కమీషనరేట్‌లోని అస్త్ర కన్వెన్షన్ హాల్‌లో జరిగిన ఈ పోటీలలో కానిస్టేబుల్ నుంచి ఎఎస్ఐ వరకు గల సిబ్బందికి ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు పోలీసుల నుంచి ఎటువంటి సేవలు ఆశిస్తారు లేదా పోలీస్ అధికారుల జీవితాలలో సోషల్ మీడియా పాత్ర దాని వ్యసనాన్ని అధిగమించి వ్యక్తిగత, సామాజిక ప్రయోజనాల కోసం సద్వినియోగం చేసుకోవడం ఎలా అనే అంశంపై ఎస్ఐఆపై స్థాయి అధికారులకు పౌరుల మన్ననలు పొందడానికి పోలీసులు చేయవలసిన కృషి లేదా నేలస్థాయిలో పోలీసింగ్ బలోపేతం చేయడం అనే అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. కమీషనరేట్‌కు చెందిన అన్ని పోలీస్ స్టేషన్లు, విభాగాల నుంచి మొత్తం 90 మంది పోలీసులు ఈ పోటీలో పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

ప్రజాపక్షం/హుజురాబాద్ : కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జీ వొడితెల ప్రణవ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. హుజురాబాద్ పట్టణ, మండలం, కమలాపూర్, వీణవంక, ఇల్లందకుంట మండలాలకు చెందిన లబ్ధిదారులకు దాదాపు 53 లక్షల రూ.లు విలువ చేసే 153 చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు అండగా ఉంటుందని, వారి సంక్షేమానికి ఎల్లప్పుడు ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ సుహాసిని, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, పట్టణ, మండలాల అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాళ్లు, అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు, సేవాదళ్, యువజన, బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీసెల్ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌ను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

(మొదటిపేజీ తరువాయి)

పేర్కొన్నారు. రహదారులపై గుంతలు, దెబ్బతిన్న ప్రాంతాలను గుర్తించి సిసిప్యాచ్ వర్కులు, అవసరమైన మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. ప్రధాన రహదారులకు అనుసంధానంగా ఉన్న అప్రోచ్ రోడ్ల పనులను వేగవంతం చేయడంతో పాటు రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా ఎన్టీఆర్ జంక్షన్ నుంచి పద్మానగర్ కూడలి వరకు అవసరమైన రహదారి మరమ్మతులు చేపట్టి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.రోడ్డు పక్కన ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీలు, హోర్డింగ్‌ల వల్ల ట్రాఫిక్‌కు ఆటంకం కలగకుండా ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన వాటిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రహదారుల నిర్వహణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రమాదాల నివారణలో సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జాతీయ రహదారులపై ప్రమాద బాధితులకు అందిస్తున్న వైద్యసేవలు, అంబులెన్స్‌ల లభ్యత, అత్యవసర సహాయం కోసం ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నంబర్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

### నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాల నియంత్రణ

పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాలు, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రా ంతా లు, ఈ–చలాన్లు, హిట్ అండ్ రన్ కేసులకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనం నడిపేటప్పుడు పూర్తి దృష్టిని డ్రైవింగ్‌పైనే కేంద్రీకరించాలని సూచించారు.అధికారుల చర్యలకు ప్రజల సహకారం తోడైతే రోడ్డు ప్రమాదాల నుగణనీయంగాతగ్గించొచ్చని స్పష్టం చేశారు.

# అమరవీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకం: ఎస్పి

ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల : విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా ఎస్పిమహేష్ బి గితే అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో విద్యార్థినీ విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగాఎస్పిమాట్లాడుతూ పోలీస్ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలు, శాఖ పనితీరు, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్రపై విద్యార్థులకు అవగాహన కల్పించడమే ఓపెన్ హౌస్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు సమాజంలో జరుగుతున్న పరిణామాలపై అవగాహన పెంచుకోవాలని పోలీస్ స్టేషన్ విధులు, ప్రజలకు అందించే సేవలు, శాంతి భద్రతల పరిరక్షణలోపోలీసుల బాధ్యతలను ప్రతి విద్యార్థి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలు, విద్యార్థినీల రక్షణ కోసం పని చేస్తున్న షీ టీమ్స్, భరోసా కేంద్రాల సేవలను వాటి విధుల గురించి వివరించారు. పోగొట్టుకున్న ,



చోరీకి గురైన మొబైల్స్ గుర్తించి బ్లాక్ చేసి రికవరీ చేయడంలో సిఇఐఆర్ వ్యవస్థ వినియోగంపై వివరించారు. బాంబ్ స్క్వాడ్ బృందం విధులు, పేలుడు పదార్థాలను గుర్తించి నిర్వీర్యం చేసే విధానం, పోలీస్ జాగిలాల సేవలను వివరించారు. ఆన్‌లైన్‌లో అపరిచితుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు నాగేంద్రచారి, వెంకటేశ్వర్లు, సిఐ శ్రీనివాస్ ఎస్సై గణేశ్, అనిల్, రంజిత్ ఆర్ఎస్సై సాయికిరణ్ , పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ‘ఖేత్ బచావ్ అభియాన్’తో రైతులకు సాగు మెళకువలు



ప్రజాపక్షం /పెగడపల్లి : రైతులు భూసార పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, శాస్త్రీయ పద్ధతుల్లో వ్యవసాయం చేపట్టాలని జగిత్యాల జిల్లా డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ జాన్ సుధాకర్ సూచించారు. పెగడపల్లి మండలం రాజారాంపల్లి గ్రామపంచాయతీలో శుక్రవారం నిర్వహించిన ఖేత్ బచావ్ అభియాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు భూసార పరీక్షలు చేయించుకొని,భూసార ఆరోగ్య కార్డుల సూచనల మేరకు సమతుల్య ఎరువులను వినియోగించాలని తెలిపారు. యూరియా వంటి ఎరువులను అధికంగా వాడకుండా, సేంద్రియ ఎరువులు,పచ్చిరొట్ట ఎరువులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.వాతావరణ పరిస్థితులు,నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని పంటలను ఎంపిక చేసుకోవాలని, ఒకే పంటపై ఆధారపడకుండా పంటల మార్పిడిని పాటించాలని పేర్కొన్నారు. ఎలినినో పరిస్థితుల నేపథ్యంలో రాబీ పంటల సాగుకు ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని, నీటి వనరులకు అనుగుణంగా పంటలు సాగు చేయడం ద్వారా సాగు ఖర్చులు తగ్గించుకొని నష్టాలను నివారించవచ్చని వివరించారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటిస్తూ ఆధునిక సాగు పద్ధతులను అవలంబించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్, సర్పంచ్ లు రమేష్ నాయక్,రాజేశం,వ్యవసాయ విస్తరణ అధికారి అక్షయ్,స్థానిక రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాటమే గుర్తింపు

పార్టీ బలోపేతానికి కృషి

తెలంగాణ జన సమితి పార్టీ

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి



ప్రజాపక్షం /ఇబ్రహీంపట్నం :ప్రజా సమస్యలపై పోరాటమే తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గుర్తింపునిచ్చిందని,ఇటీవలే నూతనంగా నియమితులైన ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంతి మోహన్ రెడ్డి అన్నారు.జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన సీనియర్ న్యాయవాది కంతి మోహన్ రెడ్డిని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పార్టీ అధ్యక్షుడు కోదండరాం నియమించారు. ఈ సందర్భంగా కొత్త బస్టాండ్ వద్ద ఆత్మీయులు, గ్రామస్తులు,పార్టీ నాయకులు శుక్రవారం ఆయనను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కోరుట్ల నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి క్రమశిక్షణతో పనిచేస్తూ నియామకం పొందడం పట్ల మోహన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన కోదండరాంకు, పార్టీ నాయకులకు,ఆత్మీయులకు,నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. రానున్న రోజుల్లో పార్టీ విస్తరణకు, ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత కృషి చేస్తానని, ఈ పదవి తనకు మరింత బాధ్యతను పెంచిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా కార్యదర్శి చింతకుంట శంకర్,మండల అధ్యక్షుడు కంతి రమేష్,గ్రామ శాఖ అధ్యక్షుడు ఏసాల గంగారెడ్డి,మాజీ ఎంపీటీసీ గూడా రాజారెడ్డి, నందగోపాల్,రెబ్బాసి మల్లయ్య,కాటా దశరథ్,బద్ది రాములు,చెట్లపల్లి సత్యనారాయణ గౌడ్,దాసరి రాములు,కార్యకర్తలు, ఆత్మీయులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ స్మార్ట్‌కిడ్స్ విద్యార్థికి పసిడి పతకం

ప్రజాపక్షం / కరీంనగర్ టౌన్ : ఈనెల 16, 17 తేదీలలో శ్రీలంకలో నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలలో కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలకు చెందిన కరాటే క్రీడాకారుడు కె.ఆదిత్య సాయి భారతదేశం తరపున పాల్గొని అండర్14 బాయ్స్ కరాటే విభాగంలో బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్, కరాటే కోచ్ ఆర్.ప్రసన్న కృష్ణ ఆదిత్య సాయిని అభినందించి అంతర్జాతీయ స్థాయి పోటీల్లో బంగారు పతకం సాధించి దేశానికి, పాఠశాలకి, తల్లిదండ్రులకు గర్వ కారణంగా నిలిచారని పేర్కొన్నారు. క్రీడల పట్ల ఆసక్తి, క్రమశిక్షణ, నిరంతర సాధనతో ఆదిత్య సాయి ఈ ఘనత సాధించడం అభినందనీయమని తెలిపారు. కోచ్ ఆర్.ప్రసన్న కృష్ణ శిక్షణ, మార్గదర్శకత్వంలో అంతర్జాతీయస్థాయిలో పతకం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాకతీయ స్మార్ట్‌కిడ్స్ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, సిబ్బంది ఆదిత్య సాయికి హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.

# జాతీయస్థాయి పోటీలకు జగిత్యాల విద్యార్థిని

ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ : జగిత్యాల జిల్లాలోని జ్యోతి హై స్కూల్ ఐఐటి అకాడమీకి చెందిన 8వ తరగతి విద్యార్థిని బి.సిరి ఇటీవల రంగారెడ్డి జిల్లాలోని సరూర్నగర్ లో జరిగిన అండర్ 14 రగ్బీ స్టేట్ లెవెల్‌లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది.ఈనెల 24,25 అక్టోబర్ ఢిల్లీలోని త్యాగరాజ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లోజరిగే జాతీయస్థాయి పోటీలలో ఆడనుంది.ఇందుకుగాను జగిత్యాల జిల్లా తరపున జాతీయస్థాయికి జ్యోతి పాఠశాల నుండి ఎంపికైన బి.సిరిని పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు మౌనిక,అజిత,ఉపాధ్యాయ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# పంటల సంరక్షణపై ఖేత్ బచావో అభియాన్



ప్రజాపక్షం/మల్యాల: రైతులు పంటలను సంరక్షించుకోవడం, పంట అవశేషాలను కాల్చకుండా నేల సారాన్ని పెంచుకోవడం, తక్కువ నీటితో సాగయ్యే పంటలను ప్రోత్సహించడం లక్ష్యంగా జగిత్యాల జిల్లా మల్యాల మండలం రామన్నపేటలో ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి కే. చంద్రదీపక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యాసంగిలో నీటి లభ్యతకు అనుగుణంగా ఆరుతడి పంటలు సాగు చేయాలని, వరి పంటలో చీడపీడలను గుర్తించిన వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. ఉద్యానవన శాఖ అధికారి మంజువాణి మాట్లాడుతూ తక్కువ నీటితో కూరగాయలు, పూల సాగు చేపట్టాలని తెలిపారు. ఆయిల్‌పామ్ సాగుతో మంచి ఆదాయం పొందవచ్చని సేల్స్ మేనేజర్ రాజ్‌కుమార్ వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి వకులాభరణం మౌర్య,సింగిల్‌విండో చైర్మన్ ఎన్. సతీష్‌రెడ్డి, ఏఇఓ శ్రీనివాస్,రైతులు పాల్గొన్నారు.

# అంధులకు చూపు ప్రసాదించిన అరవింద్

ప్రజాపక్షం/రామగిరి : సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు అభినందనలు తెల్పిన ప్రతినిధులు..తేది 22.10.26 రోజు పెద్దపల్లి జిల్లా, రామగిరి మండలం,బేగంపేట నివాసి ముత్తె అరవింద్ కళ్యాణ్ (32), హన్మకొండలో బైక్ ప్రమాదంలో మృతి చెందగా,సమీప బంధువు లగిశెట్టి రాజకిశోర్ నేత్రదానంపై కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించగా ఒప్పుకోవడంతో,ఎల్విపి టెక్నీషియన్ నరేందర్ సహకారంతో కార్నియాలు సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంక్ పంపించారు ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన తల్లి తండ్రి ముత్తె కళ్యాణి చంద్రమౌళి, సోదరుడు ముత్తె సుమన్,అవగాహన కల్పించిన లగిశెట్టి రాజకిశోర్ కు బంధుమిత్రులు సందేల కుమార్,కాట సది గౌడ్ శివ,బొడ్డు రవీందర్,దూండే రాజయ్య,కాసర్ల శ్రీను,రాజేశం,కరస్పాండెంట్ తిరుపతి రెడ్డి,బల్ల శ్రీనివాస్ నేత్రదాత కీ శే అరవింద్ కళ్యాణ్ కు నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.అలాగే సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి,కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి,ప్రచార కార్యదర్శి వాసు,అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,ముఖ్య సలహాదారులు రమేష్,జిల్లా అధ్యక్షులు లగిశెట్టి చంద్రమౌళి,జిల్లా అధ్యక్షులు ఆరేపల్లి రాజమౌళి,కె. సమ్మయ్య అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

# దీపావళి బోనస్ హక్కును సాధించిన ఎఐటియుసి

### గనులు, డిపార్ట్మెంట్‌లపై మెంబర్ షిప్‌ను ప్రారంభించిన ఎఐటియుసి నాయకులు

**ప్రజాపక్షం/పెద్దపల్లి :**సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లో వివిధ గనులు, డిపార్ట్మెంట్‌లపై సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆద్వర్యంలో ఎఐటియుసి యూనియన్ మెంబర్ షిప్ కోసం సంతకాలసేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని ఆ యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్,బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను లు పేర్కొన్నారు.శుక్రవారం వారు అన్ని గనులు, డిపార్ట్‌మెంట్‌లలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ దేశంలోని ప్రధాన జాతీయ కార్మిక సంఘాలు జెబిసిసిఐ సభ్యుడిగా కోల్ ఇండియా యాజమాన్యం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఈ సంవత్సరానికి 1,10, 250 రూపాయలు బోనస్ చెల్లించేందుకు అగ్రిమెంట్ చేయడం జరిగిందని , సదరు బోనస్‌ను నవంబర్ లో దీపావళి పండుగ ముందు చెల్లిస్తారని వారు పేర్కొన్నారు. సింగరేణి లో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఎఐటియుసికి సహకరిస్తూ బోనస్ పొందబోయె ప్రతి కార్మికుడు యూనియన్ భవిష్యత్తు కార్యక్రమాల నిర్వహణ కోసం 500 రూపాయలు చొప్పున మెంబర్ షిప్ కోసం సంతకాలు చేయాలని వారు కోరారు. దేశమంతా 1965 నుంచి బోనస్ తీసుకుంటున్నా , సింగరేణిలో మాత్రం 1963 నుంచి బకాయిలతో సహా బోనస్ ఇప్పించిన మహానుభావుడు కామ్రేడ్ విఠల్ రావు గారు , కామ్రేడ్ ఎం.కొమురయ్య గారు అని వారు పేర్కొన్నారు. అప్పటినుంచి సింగరేణి కార్మికులు బోనస్ సాధించి నప్పుడల్లా ప్రేమతో ఎఐటియుసి యూనియన్‌కి మెంబర్ షిప్ (యూనియన్ సభ్యత్వం) ఇవ్వడం సాంప్రదాయంగా వస్తున్నదని,దాన్ని కొనసాగిస్తూ సహకరించాలని, కార్మికులు ఇచ్చిన మెంబర్ షిప్ పాలకవర్గ కార్మిక సంఘాల లాగా దుర్వినియోగం చేయకుండా కార్మిక వర్గ ప్రయోజనాల కోసం ఉద్యమాల కోసం ఖర్చు పెడుతున్నామని, కనుక కార్మిక సోదరులు,సోదరీమణులు ఎఐటియుసి యూనియన్‌కు మెంబర్ షిప్ కోసం సంతకాలు అధిక సంఖ్యలో చేయాలని వారు కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఉపాధ్యక్షుడు సంకె అశోక్, బోగ సతీష్ బాబు, సహాయ కార్యదర్శి మాదన మహేష్, బ్రాంచి నాయకులు ఎస్ వెంకట్ రెడ్డి,సిద్ధమల్ల రాజు,దొంత సాయన్న, ఎం.చక్రపాణి, చెప్యాల భాస్కర్,సిర్ర మల్లికార్జున్, బిట్టి వెంకటేశ్వర్లు, ఫిట్ కార్యదర్శులు మానాల శ్రీనివాస్,పొన్నాల వెంకటయ్య,కారంపూరి వెంకన్న,గుర్రం ప్రభుదాస్,నాయిని శంకర్,గొడిశల నరేశ్,దాసరి శ్రీనివాస్,బలుసు రవి,ఊరడి అంజన్న తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి శ్రీధర్ బాబును కలిసిన సర్పంచ్

**ప్రజాపక్షం/ముత్తారం** :తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం జిల్లెలపల్లి గ్రామ సర్పంచ్ గడ్డం రాజేశం,ఉప సర్పంచ్ జెన్నె శ్రీవాణిప్రవీణ్ తోపాటు ప్రజా ప్రతినిధులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.గ్రామాభివృద్ధికి అవసరమైన చర్యలు వెం టనే చేపట్టాలని వారు ఈ సందర్భంగా మం త్రికి వినతిపత్రం అందజేశారు.గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ,జిల్లెలపల్లి గ్రామ అభివృద్ధికి ప్రజాప్రతినిధులంతా ఐక్యంగా ముందుకు సాగాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## రామగుండంలో నగర రాజభాష అమలు

**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ ఆధ్వర్యంలో 2026 సంవత్సరానికి సంబంధించిన నగర రాజభాషా అమలు కమిటీ సమావేశం శుక్రవారం పరిపాలనా భవనం మొదటి అంతస్తులోని సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశానికి కేంద్రీయ విద్యాలయం, ఆదాయపు పన్ను శాఖ, భారతీయ స్టేట్ బ్యాంక్, సీఐఎస్ఎఫ్, హెచ్‌పీసీఎల్, ఐఓసీఎల్, భారతీయ జీవిత బీమా సంస్థ,యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్,కెనరా బ్యాంకులకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు.ముందుగా రామగుండం,తెలంగాణ ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఫైజ్ తయ్యబ్‌ను సభ్య కార్యాలయాల ప్రతినిధులకు పరిచయం చేశారు. అనంతరం సభ్య కార్యదర్శి అధ్యక్షుడితో పాటు సభ్య కార్యాలయాల ప్రతినిధులకు స్వాగతం పలికారు. ఎన్‌టిపిసి మానవ వనరుల విభాగాధిపతి సాగర్ రంజన్ సాహు మాట్లాడుతూ, నగర రాజభాషా అమలు కమిటీ సమావేశాల ప్రాధాన్యతను వివరించారు. రాజభాషా శాఖ నిబంధనల ప్రకారం సంవత్సరానికి రెండు సార్లు సమావేశాలు నిర్వహించడం తప్పనిసరి అని తెలిపారు. తదుపరి సమావేశానికి సభ్య కార్యాలయాల అధిపతులు తప్పనిసరిగా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. హిందీలో వచ్చిన ఉత్తరాలకు హిందీలోనే సమాధానాలు ఇవ్వాలని, ఆన్‌లైన్‌లో త్రైమాసిక నివేదికలను సమర్పించాలని, నిర్దేశించిన 60 శాతం లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. రాజభాషా అమలులో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే రామగుండం ఎన్‌టిపిసి రాజభాషా అధికారిని సంప్రదించి సహాయం పొందవచ్చని తెలిపారు.

## ఆర్థిక అక్షరాస్యత, సైబర్ భద్రతపై అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండలం ఇప్పలపల్లి గ్రామంలో కేడీసీసీ బ్యాంక్ ముత్తారం శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్థిక అక్షరాస్యత, సైబర్ భద్రతపై ఖాతాదారులు,రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ వి. బి. ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఖాతాదారులందరూ కేంద్ర ప్రభుత్వ సామాజిక భద్రతా పథకాలైన పి.ఎం.జె.జె బి.వై (రూ. 436), (రూ.20) ప్రీమియంలు చెల్లించి,రూ.4 లక్షల వరకు బీమా పరిహారం పొందే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రస్తుత డిజిటల్ కాలంలో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని,ఎవరికీ ఓటీపీ,సీవీవీ, ఏటీఎం పిన్ వివరాలు చెప్పకూడదని ఆయన హెచ్చరించారు.వాట్సాప్‌లో వచ్చే అపరిచిత లింకులు, ఏపీకే ఫైళ్లను క్లిక్ చేయవద్దని సూచించారు. బ్యాంకులో పంట రుణాలు,ఇతర లోన్లు ఉన్నవారు సకాలంలో చెల్లించి,పాత పంట రుణాలను వెంటనే రెన్యూవల్ చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఇప్పలపల్లి గ్రామ సర్పంచ్ తాని ప్రభాకర్,ఉప సర్పంచ్ కొంతం కల్పన,పంచాయతీ కార్యదర్శి,వార్డు సభ్యులు,రైతులు,బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్‌లను ఆశ్రయించిన ప్రేమ జంట

**ప్రజాపక్షం / గన్నేరువరం :** గన్నేరువరం మండల కేంద్రానికి చెందిన రామంచ లక్ష్మ ణ్(26) హైదరాబాద్‌లోని బోయిన్‌పల్లికి చెందిన బొంత సౌమ్య (23) గత కొంత కాలంగా ప్రేమించుకుంటున్నారు. ఇద్దరు కులాలు వేరు కావడంతో పెద్దలు ఒప్పుకోరని శుక్రవారం ఉదయం రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం జంగిరెడ్డిపల్లి రామలింగేశ్వర ఆలయంలో పెళ్లి చేసుకున్నారు. అనంతరం తమ పేరెంట్స్ నుంచి ప్రాణభయం ఉందని రక్షణ కల్పించాలని కోరుతూ గన్నేరువరం పోలీసులను ఆశ్రయించారు. పేరెంట్స్‌ని పిలిపించి పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించారు.

## వెంకట్రావు పల్లె గ్రామంలో బెల్టు షాపులు బంద్

**ప్రజాపక్షం/ఇల్లంతకుంట:** మద్యం వద్దు అంటు గ్రామ యువత గ్రామ ప్రజల భవిషత్తు దృష్టిలో పెట్టుకొని బెల్టు షాపులు బంద్ అని నిర్ణయం తీసుకోవటం జరిగిందని సర్పంచ్, పాలక వర్గ సభ్యులు అన్నారు. గ్రామంలో యువత చెడు వేదనలకు దూరంగా ఉండాలని, మద్యానికి బానిస కాకుండా బంగారు భవిషత్తును భావితరాలకు అందించేలా అందరూ కృషి చెయ్యాలని సర్పంచ్, పాలక వర్గ సభ్యులు నిర్ణయం తీసుకుంటూ తీర్మానించటం జరిగిందన్నారు. బతుకమ్మ, దసరా పండుగ వాతావరణంలో రాత్రి వరకు మద్యం అమ్మకాలతో గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు, అలాగే బెల్టు షాపుల ముందు మద్యం కోసం వచ్చిన వాళ్ళు రోడ్డు పై ద్విచక్ర వాహనాలు నిలువేస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నారని గ్రామ సర్పంచ్, పాలక వర్గం దృష్టికి తీసుకాచారన్నారు. అందుకే గ్రామంలో పూర్తిగా మద్యం అమ్మకాలు ( బెల్టు షాపులు) బంద్ చెయ్యాలని తీర్మానం చేసి ఎక్స్ సైజ్ సిఐకి వినతి



పత్రం ఇవ్వటం జరిగిందన్నారు. గ్రామంలో మద్యం అమ్మకపు దారులు సహకరించగలరని సర్పంచ్, పాలకవర్గ సభ్యులు కోరటం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, చల్ల నవీన్ కుమార్ రెడ్డి, ఉప సర్పంచ్ అనగోని అవినాష్ గౌడ్ మరియు వార్డు సభ్యులు నర్సింగోజు పద్మ, మంద అనిల్ కుమార్, మంద బాలయ్య, మామిండ్ల శ్రీవాణి, జెట్టి నాగరాజు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇంటి పనులకు శ్రీకారం

**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ఎక్లాస్‌పూర్ గ్రామంలో వద్దేపల్లి స్వరూప–కుమార్ దంపతుల ఇందిరమ్మ ఇంటి స్లాబ్ నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ జూపాక మమతా శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ జూపాక మమతా శ్రీనివాస్ మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నిరుపేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేయడంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతగానో దోహదపడుతోందని పేర్కొన్నారు.సొంత ఇంటి నిర్మాణం ముందుకు సాగుతుండటంతో లబ్ధిదారుల కుటుంబంలో ఆనందం నెలకొందన్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంపై లబ్ధిదారులు వద్దేపల్లి స్వరూప–కుమార్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్‌సింగ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు బరుపటి తిరుపతి మాట్లాడుతూ, ప్రజా పాలనలో ప్రతి నిరుపేద కుటుంబానికి ఎమ్మెల్యే అండగా ఉంటారని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి,వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్, వార్డు సభ్యుడు పొట్ట సాగర్,లబ్ధిదారుల కుటుంబ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల నిరవధిక సమ్మె

### టిఎన్‌జిఓస్ పెద్దపల్లి జిల్లా సంఘీభావం

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ప్రధాన గేటు వద్ద చేపట్టిన నిరవధిక సమ్మెకు టీఎన్జీవోస్ యూనియన్ పెద్దపల్లి జిల్లా పూర్తి సంఘీభావం ప్రకటించింది.ఈ సందర్భంగా శుక్రవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో జిల్లా అధ్యక్షులు, ఉద్యోగుల జేఏసీ చైర్మన్ బొంకూరి శంకర్ ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సభ్యులు,యూనిట్ కార్యవర్గ సభ్యులు సమ్మె ప్రాంగణానికి చేరుకొని ఉద్యోగులకు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా బొంకూరి శంకర్ మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందించడంలో ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు.గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ప్రజారోగ్య పరిరక్షణలో వారు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. అలాంటి ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం సానుకూల దృక్పథంతో పరిశీలించి,వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఉద్యోగులను క్రమబద్ధీకరించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని,మహిళా ఉద్యోగులకు 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని, ఉద్యోగులందరికీ ఆరోగ్య పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.దీర్ఘకాలంగా సేవలందిస్తున్న ఉద్యోగులకు తగిన గుర్తింపు, న్యాయం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.యూనియన్ పెద్దపల్లి జిల్లా సెక్రటరీ అయిరెడ్డి సందీప్ రెడ్డి మాట్లాడుతూ, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు న్యాయమైనవని, వారి డిమాండ్ల సాధన కోసం ఉద్యోగ సంఘాలన్నీ ఐక్యంగా నిలవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఉద్యోగుల కష్టాలను,వారి కుటుంబాల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు. ఉద్యోగుల హక్కుల పరిరక్షణలో టీఎన్జీవోస్ యూనియన్ ఎల్లప్పుడూ ముందుంటుందని, ఉద్యోగుల న్యాయమైన పోరాటానికి తమ సంఘం మద్దతు కొనసాగిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా ఉద్యోగుల డిమాండ్లకు సంఘీభావం తెలియజేస్తూ, ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి సమస్యలకు పరిష్కారం చూపాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీఓ జిల్లా కార్యదర్శి అయిరెడ్డి సందీప్ రెడ్డి, సంఘ భాద్యులు ఆడెపు శ్రీనివాస్, వీరగోని శ్రీనివాస్,మహేందర్ రెడ్డి, శ్రీధర్,ప్రవీణ్,ప్రేమ్ సాగర్,రవి,రాజేష్, లక్ష్మ ణ్,రమేష్,మధు,మహేందర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.




## ఖేతీ బచావో కార్యక్రమం

**ప్రజాపక్షం/అంతర్గాం :** సాగు భూమి సంరక్షణే లక్ష్యంగా పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మద్దిర్యాల గ్రామంలో శుక్రవారం ఖేతీ బచావో కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధికారులు రైతులకు పలు సూచనలు చేశారు. సాగు భూముల భూసారం కాపాడటానికి రైతులు పశువుల ఎరువు, సేంద్రియ ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులు వాడాలని,లేదా యాసంగిలో పప్పు ధాన్యాల సాగు చేయాలని తెలియజేశారు.పంట అనంతరం వరి కొయ్యలను కానీ, పత్తి, ఇతర పంట వ్యర్థాలను కాల్చకుండా భూమిలో కలియదున్ని ఎరువుగా మార్చుకోవాలని సూచించారు. దీనివల్ల భూమి సారవంతంగా మారడంతోపాటు పర్యావరణ కాలుష్యం కూడా తగ్గుతుందని వివరించారు. ప్రస్తుతం ఎల్ నినో వాతావరణ పరిస్థితుల దృష్ట్యా రైతులు యాసంగిలో వరి పంటకు బదులుగా నీరు తక్కువ అవసరమయ్యే పప్పుధాన్యాలు,నూనెగింజలు, కూరగాయలు,ఆయిల్ పామ్, పశుగ్రాసం వంటి పంటలను సాగు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముక్కెర రాజమౌళి, ఏ.ఓ సతీష్,ఏ.ఈ.ఓ శరణ్య,కార్యదర్శి సతీష్, ఫీల్డ్ అసిస్టెంట్,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నీలి నందు కుటుంబానికి హరీష్ అండ

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నీలి నందు సంవత్సరిక కార్యక్రమం సందర్భంగా ఆయన కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి అండగా నిలిచారు.హరీష్ రెడ్డి తరఫున మాజీ కార్పొరేటర్ బొబ్బిలి సతీష్ చేతుల మీదుగా నీలి నందు సోదరుడు నీలి రాజేందర్‌కు 50 కిలోల బియ్యంతో పాటు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం,వారి అవసరాలకు తోడ్పాటు అందించడం సామాజిక బాధ్యతగా భావిస్తూ హరీష్ రెడ్డి సహాయ కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు గాండ్ల సంపత్, జోడు సదానందం,ఎండీ గుంశావళి, ఐలవేణి రాజేందర్‌తో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పసుల బాపన్న,కడమండ శ్రీహరి, కొండ సురేష్,పొయ్యిల రవికుమా ర్, దిగు యాదగిరి,నిజాం, గణేష్,పాల్గొన్నారు.

## ఎంఐఎం నూతన పట్టణ కమిటీ నియామకం

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** ఎంఐఎం పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడిగా సయ్యద్ ఉమేర్‌ను,నూతన కమిటీని నియమించినట్లు, ఎంఐఎం కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ తెలిపారు.ఎంఐఎం అధినేత,హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు పెద్దపల్లి పట్టణ నూతన కమిటీని శుక్రవారం కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యాలయం దారుస్సలాంలో నియామక పత్రాన్ని, నూతన కమిటీకి అందజేసినట్లు గులాం అహ్మద్ చెప్పారు. ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవై సీ ఆదేశాలకు అనుగుణంగా పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పని చేయాలన్నారు. పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడిగా సయ్యద్ ఉమేర్ అహ్మ ద్,ఉపాధ్యక్షుడుగా అడ్వకేట్ ఇమ్రాన్, ప్రధా న కార్యదర్శిగా కలీమ్, జాయింట్ సె క్రటరీలుగా సయ్యద్ ముజాహిద్,ఇర్ఫాన్ అలీ, ఖాజా మోహినుద్దీన్, షేక్ బర్కత్, కోశాధికారిగా ముఫ్తి ఇంతియాజ్ ఖాన్ అసాధి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా షేక్ పర్వేజ్,ఇమ్రానోద్దీన్, ముజీబోద్దీన్,ఫుర్ఖాన్, ముజీబ్ ఖాన్,షోయబ్ ఖాన్ లను నియమించినట్లు,ఉమ్మడి జిల్లా గులాం అహ్మద్ హుస్సేన్ తెలిపారు.

# అన్నా చెల్లెళ్ల అనుబంధమే బోగి చిత్రం

**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్ :** అన్నా చెల్లెళ్ల అనుబంధాన్ని స్వచ్ఛంగా నిజాయితీగా మట్టి వాసనకు దగ్గరగా భోగి సిని మా ఉంటుందని ప్రముఖ సినీ దర్శకుడు సంపత్ నంది తెలిపారు. శుక్రవారం నగరంలోని ఓ ప్రైవేట్ కన్వెన్షన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 1960 నాటి తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దు గ్రామీణ జీవిత పరిస్థితుల ఆధారంగా శర్వానంద్ కథానాయకుడిగా ఈ చిత్రాన్ని రూపొందించినట్లు తెలిపారు. తెలంగాణ యాస, భాషపై ప్రేమతో అన్నా చెల్లెళ్ల అనుబంధాన్ని తెరపై ఆవిష్కరించామని పేర్కొన్నారు. మరోవైపు తె లంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ జీవిత చరిత్ర ఆధారంగా సినిమా నిర్మించాలనే త న ఆకాంక్షను కూడా వెల్లడించారు. తెలంగాణ గడ్డ చరి త్ర, తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తి, స్థానిక ప్రతిభకు వెండితెరపై అవకాశంఈ అంశాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారుతున్నాయి. అంతేకాదు మెగాస్టార్ చిరంజీవితో సినిమా చేయాలన్నది తన కోరిక అని సంపత్ నంది వెల్లడించారు. ఈ కథని వీలైనంత స్వచ్ఛంగా నిజాయితిగా ఆ మట్టి వాసనకు దగ్గరగా తీయడం జరిగిందన్నారు. అందులో ఉండే అన్నా చెల్లెళ్ల అనుబంధం, ఎమోషన్, దానికి సరిపడా ఉండే యాక్షన్, మాస్ ఎలిమెంట్స్ రెండు తెలుగు రాష్ట్రాలకే కాకుండా సౌత్ ఇండియాలో ఉన్నవాళ్లందరికీ బాగా కనెక్ట్ అ



య్యే ఎమోషన్ అని నమ్ముతున్నానని అన్నారు. నవంబర్ 12న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ అవుతుందని తప్పకుండా చూసి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరారు. రాబోయే 30 రోజుల్లో కరీంనగర్‌లో శనార్తి చిత్రాన్ని తెరకెక్కించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సంపత్ నంది తెలిపారు. ఈ ప్రాంతంలో అద్భుతమైన ప్రకృతి, చారిత్రక ప్రదేశాలు ఉన్నాయని అవి సినిమా చిత్రీకరణకు ఎంతో అనుకూలమని పేర్కొన్నారు.ఈ సం దర్భంగా కరీంనగర్ జిల్లాలోని వివిధ హీరోల సంఘాల అ ధ్యక్షులు, ప్రతినిధులను దర్శకుడు సంపత్ నంది ఘనంగా సన్మానించారు. వేల్పుల వెంకటేశ్, కసా రాజు, అంజి యా దవ్, రొడ్డ యాదగిరి, స ంపత్ హరి, కపిల్, ఏలేటి వేణుగోపాల్ , రాధాకృష్ణ, రా ము, అజయ్, శ్రీనివాస్, సుమన్, బుజ్జిలను సత్కరించారు. ప్రముఖ నిర్మాత కృష్ణారెడ్డి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు దర్శకుడు సంపత్ నందిని ఘనంగా సన్మానించారు.

## వెంకటేశ్వర స్వామికి ఒడి బియ్యం, పట్టు వస్త్రాల సమర్పణ

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం సిరిసిల్ల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మావతి అమ్మవారికి ఒడి బియ్యం, నూతన పట్టు వస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూద కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిందం కళ చక్రపాణి, పద్మశాలి సంఘం అధ్యక్షులు దూడం శంకర్‌లు మాట్లాడారు. సిరిసిల్ల పట్టణ ప్రజలకు రథోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా సిరిసిల్ల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామికి పద్మావతి అమ్మవార్లకు శాస్త్రయుక్తంగా ఒడి బియ్యాన్ని పట్టు వస్త్రాలను సమర్పించినట్లు తెలిపారు. పద్మశాలి కుల బంధువులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో భారీ సంఖ్యలో పద్మశాలి కుల బాంధవులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి పద్మావతి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్, పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు డా.గాజుల బాలయ్య, మోర రవి, సహాయ కార్యదర్శి దూడం శ్రీనివాస్, కోశాధికారి యేళ్ల శ్రీనివాస్, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు సబ్బని హరీశ్, పద్మశాలి మహిళా విభాగం అధ్యక్షురాలు కాముని వనిత, కౌన్సిలర్ సభ్యులు అడిచర్ల రూప సాయికృష్ణ, దారం అరుణ లక్ష్మి నారాయణ, మామిడాల మహేశ్, ఆడేపు చంద్రకళ ప్రభాకర్, కూరపాటి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్‌లో పత్తి కొనుగోళ్లు ప్రారంభించిన ఆకుల నర్సన్న

**ప్రజాపక్షం/కరీంనగర్ :** కరీంనగర్ వ్యవసాయ మార్కెట్‌లో శుక్రవారం పత్తి కొనుగోళ్లు, జిన్నింగ్ ప్రక్రియ ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న పటేల్ ప్రత్యేక పూజలు నిర్వహించి కొనుగోళ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సెక్రటరీ, పత్తి కొనుగోలుదారులు, రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న పటేల్ మాట్లాడుతూ ఈసారి వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులకు మంచి దిగుబడులు రావాలని ఆకాంక్షించారు. మార్కెట్‌కు పత్తిని తీసుకువచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. పత్తి కొనుగోళ్ల ప్రక్రియ పారదర్శకంగా, సజావుగా సాగాలని, రైతులకు మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ఇతర సౌకర్యాలు మెరుగ్గా ఉండేలా చూడాలని, కొనుగోళ్ల సమయంలో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.రైతుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ పనిచేస్తుందని చైర్మన్ ఆకుల నరసన్న పటేల్ తెలిపారు. పత్తి కొనుగోళ్లు, జిన్నింగ్ ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సెక్రటరీ, రైతులు పాల్గొన్నారు.

## రేవంత్ సర్కార్ నిర్లక్ష్యంతోనే రాష్ట్రంలో 'కృత్రిమ కరువు

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** కాళేశ్వరం ప్రాజెక్టు పునరుద్ధరణ,రైతాంగానికి తక్షణమే సాగునీటి విడుదల డిమాండ్‌తో ఈ నెల 28 నుంచి మేడిగడ్డ బ్యారేజ్ నుంచి కొండపోచమ్మ సాగర్ వరకు సుమారు 400 కిలోమీటర్ల మేర మహా సైకిల్ యాత్రను చేపడుతున్నట్లు బీఆర్ఎస్ గోదావరిఖని పట్టణ అధ్యక్షులు,మాజీ కార్పొరేటర్ బొడ్డు రవీందర్,బీఆర్ఎస్ పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్ ఉప్పు రాజ్‌కుమార్ సంయుక్తంగా ప్రకటించారు.శుక్రవారం పెద్దపల్లి కమాన్ రోడ్డులోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బొడ్డు రవీందర్ మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి దశాబ్దాల తెలంగాణ నీటి గోసను తీర్చారని గుర్తుచేశారు.అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేవలం కేసీఆర్‌పై ఉన్న రాజకీయ అక్కసుతోనే కాళేశ్వరం ప్రాజెక్టును నిరుపయోగంగా మార్చి,రాష్ట్రంలో కృత్రిమ కరువు సృష్టించిందని మండిపడ్డారు.మేడిగడ్డ వద్ద 80 పిల్లర్లలో ఒకటి రెండు పిల్లర్లకు సమస్య




వస్తే,చిన్నపాటి గ్రౌటింగ్ లేదా తాత్కాలిక మరమ్మతులు చేసి నీటిని ఎత్తిపోసే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం కావాలనే పట్టించుకోవడం లేదని ఆరోపించారు.నిత్యం 20 వేల క్యూసెక్కులకు పైగా గోదావరి జలాలు వృథాగా సముద్రం పాలవుతున్నా,9093 మీటర్ల లెవెల్ ఉన్నప్పుడు పంపులు ఆన్ చేసి నీటిని లిఫ్ట్ చేయకపోవడం దుర్మార్గమన్నారు. ప్రాజెక్టులోని వందల కిలోమీటర్ల టన్నెల్స్,పంప్‌హౌస్‌లు, రిజర్వాయర్లు అన్నీ సక్రమంగా ఉన్నా,మొత్తం ప్రాజెక్టే పనికిరాదంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు గమనిస్తున్నారని హెచ్చరించారు.

**10 నియోజకవర్గాల మీదుగా సాగనున్న సైకిల్ యాత్ర**

**బీఆర్ఎస్ పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్ :** గతంలో గోదావరి కన్నీటి గోస పేరుతో 180 కిలోమీటర్ల పాదయాత్ర చేసినప్పటికీ ప్రభుత్వంలో ఎలాంటి చలనం రాలేదని బీఆర్ఎస్ పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్ ఉప్పు రాజ్‌కుమార్ అన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో రైతులు రెండో పంట వేసుకోవద్దని ప్రభుత్వం చెప్పడం సిగ్గుచేటని,రైతుల కష్టాలను స్వయంగా తెలుసుకుంటూ ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు ఈ 400 కి.మీ.సైకిల్ యాత్రను చేపడుతున్నామని వివరించారు.ఈ యాత్ర అక్టోబర్ 28న మేడిగడ్డ వద్ద ప్రారంభమై దాదాపు 10 అసెంబ్లీ నియోజకవర్గాల గుండా సాగి కొండపోచమ్మ సాగర్ వద్ద ముగుస్తుందని తెలిపారు.కాళేశ్వరం పునరుజ్జీవం కోసం తాము చేపట్టే ఈ పోరాటానికి తెలంగాణవాదులు, ఉద్యమకారులు, యువత,రైతులు,పాత్రికేయ మిత్రులు పెద్ద ఎత్తున మద్దతు తెలిపి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులువాసు,మధు,లక్ష్మ ణ్, ముత్యం,పాల్గొన్నారు.

## మలబార్‌లో ఆర్టిస్ట్రీ ఆభరణాల ప్రదర్శన ప్రారంభం




**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్ :** మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ కరీంనగర్ షోరూంలో ఆర్టిస్ట్రీ బ్రాండెడ్ జ్యువెలరీ షో కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా చొప్పరి జయశ్రీ ఈ ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కరీంనగర్ వినియోగదారులు ఈ ప్రత్యేక ప్రదర్శనను సందర్శించి తమకు నచ్చిన డిజైన్లను ఎంపిక చేసుకోవచ్చని తెలిపారు. ఈనెల 23 నుంచి 26వ తేదీ వరకు నిర్వహించే ఈ ప్రదర్శనలో బంగారు, వజ్రాభరణాలు, జాతి రత్నాలతో రూపొందించిన విభిన్న డిజైన్లను అందుబాటులో ఉంచారు. ఆర్టిస్ట్రీ ప్రదర్శన సందర్భంగా అన్కట్, రత్నాభరణాల తరుగు ఛార్జీలపై, వజ్రాల విలువపై 30 శాతం వరకు తగ్గింపు అందిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ ప్రత్యేక ఆఫర్ నవంబర్ 15 2026 వరకు మాత్రమే వర్తిస్తుందని పేర్కొన్నారు. వినియోగదారులకు పారదర్శకమైన ధరలు, బంగారు ఆభరణాలపై బీఐఎస్ హాల్‌మార్క్, హెచ్‌యూఐడీ ధ్రువీకరణ, జీవితకాల ఉచిత నిర్వహణ, పాతబంగారం మార్పిడిపై నిబంధనలకు అనుగుణంగా విలువ, వజ్రాభరణాల ధ్రువీకరణ వంటి సేవలను సంస్థ అందిస్తోందని ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షోరూం హెడ్ ఫవాజ్ కబీర్, వివేక్, మేనేజర్ సిద్దాంత్, సోబే, మార్కెటింగ్ ప్రతినిధి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతను నిండా ముంచిన బయో మందులు

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** బయో పురుగుమందుల పిచికారీ వికటించి చేతికొచ్చిన పత్తి పంట సమూలంగా నాశనమైందని, వ్యవసాయ అధికారులు స్పందించి తనకు నష్టపరిహారం ఇప్పించకపోతే ఆత్మహత్యే శరణ్యమని పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం బాలరాజుపల్లి గ్రామానికి చెందిన రైతు కుంటూరి రాజయ్య తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.శుక్రవారం పెద్దపల్లి కమాన్ రోడ్డులోని ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడిన ఆయన,తన 2 ఎకరాల 20 గుంటల విస్తీర్ణంలో సుమారు రూ.2.50 లక్షల మేర అప్పులు చేసి పత్తి సాగు చేయగా,పంటలో దోమ నివారణ కోసం జూలపల్లిలోని శ్రీ రామాంజనేయ పెస్టిసైడ్స్ దుకాణంలో అక్టోబర్ 4న కొనుగోలు చేసిన ఎస్కే రెడ్డి కంపెనీకి చెందిన ప్రెసిడెంట్,వజ్రం బయో మందులను కొనుగోలు చేసి,దుకాణదారు సూచనల మేరకు కలిపి పిచికారీ చేయడంతో చేను మొత్తం ఎర్రబారి మాడిపోయిందని కన్నీటి పర్యంతమయ్యారు.దాదాపు రూ.4 లక్షల వరకు దిగుబడి ఆశించిన తనకు అపార నష్టం వాటిల్లిందని,ఈ విషయమై ప్రశ్నిస్తే అటు డీలర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పాటు కంపెనీ ప్రతినిధులు మొదట న్యాయం చేస్తామని చెప్పి ప్రస్తుతం ఫోన్లు కూడా ఎత్తడం లేదని వాపోయారు.ఇప్పటికే జిల్లా వ్యవసాయ అధికారికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశానని రైతు తెలిపారు.అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని నమోదు చేయాలని,సదరు బయో పెస్టిసైడ్స్ నాణ్యత,బ్యాచ్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి తనకు పరిహారం అందేలా చూడటంతో పాటు సంబంధిత కంపెనీ,డీలర్‌పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని రైతు కుంటూరి రాజయ్య డిమాండ్ చేశారు.

## ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/ముత్తారం :** మానేరు నదిలో జాతీయ రహదారి (ఎన్‌హెచ్) రోడ్డు నిర్మాణ పనుల కోసం భారీ గుంతలు తవ్విన ప్రాంతాల్లో కనీస హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంపై బీఆర్ఎస్ ముత్తారం మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.శుక్రవారం జరిగిన ప్రమాదంలో మృతి చెందిన జైపాల్ మృతదేహాన్ని ఆయన సందర్శించి, నివాళులర్పించారు.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ నిర్మాణ సంస్థల నిర్లక్ష్యం వల్లే ఇలాంటి ఘోర ప్రమాదాలు జరుగుతున్నాయని మండిపడ్డారు.ప్రమాదకరంగా మారిన గుంతల వద్ద వెంటనే హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశా రు. ఈ ప్రమాద ఘటనపై అధికారులు సమగ్ర విచారణ జరిపి,నిర్లక్ష్యానికి కారణమైన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రాణనష్టం జరగకుండా అధికారులు తగిన రక్షణ చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పొట్ట దశలో ఎండుతున్న వరి

### ట్రాక్టర్ ట్యాంకర్‌తో నీరు పోస్తున్న రైతు దేవయ్య



**ప్రజాపక్షం / జైపూర్:** వర్షాభావం, విద్యుత్ కోతలతో సాగునీరు అందక చేతికొచ్చిన వరి పంట కళ్లముందే ఎండిపోతుండటంతో అన్నదాతలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. జైపూర్ మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన రైతు రామటంకి దేవయ్య తన పొలంలో ఎండుతున్న వరి పైరును కాపాడుకునేందుకు సొంత ఖర్చుతో ట్రాక్టర్ ట్యాంకర్‌ను అద్దెకు తెచ్చి శుక్రవారం నీరు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన వరి పంట ప్రస్తుతం పొట్ట దశలో ఉందని, ఈ సమయంలో తగినంత నీరు లేకపోతే దిగుబడి పూర్తిగా దెబ్బతింటుందని తెలిపారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు లేక, నిరంతర విద్యుత్ సరఫరా కాకపోవడంతో బోర్లు పనిచేయక పొలం నెర్రెలు బారి ఎండిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వేల రూపాయలు అప్పు చేసి పెట్టిన పెట్టుబడి వృథా కాకూడదనే ఉద్దేశంతోనే ట్రాక్టర్‌తో నీళ్లు పారిస్తున్నానని చెప్పారు. గతంలో ఎన్నడూ ఇలాంటి గడ్డు పరిస్థితి చూడలేదని వాపోయారు. విద్యుత్ సమస్య, నీటి ఎద్దడి వల్ల తాము తీవ్రంగా నష్టపోతున్నామని, వ్యవసాయానికి నిరంతరాయంగా ఉచిత విద్యుత్ అందించి ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ రైతులు కోరారు.

## ఎన్‌టిపిసి తెలంగాణకు సేఫ్టీ ఇన్నోవేషన్ అవార్డు–2026

**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం ఎన్టీపీసీ తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టుకు ప్రతిష్ఠాత్మకమైన సేఫ్టీ ఇన్నోవేషన్ అవార్డు–2026 లభించింది. న్యూఢిల్లీలోని లోధి రోడ్‌లో ఉన్న ఇండియా హ్యాబిటాట్ సెంటర్‌లో శుక్రవారం ఐఈఐ–ఎస్క్యూఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 23వ అంతర్జాతీయ భద్రతా సదస్సు–2026లో ఈ అవార్డును ప్రదానం చేశారు.ఎన్టీపీసీ తెలంగాణ తరపున అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (ఎలక్ట్రికల్ మెయింటెనెన్స్ డివిజన్) రజనీష్ చంద్ర సన్యాల్,సీనియర్ మేనేజర్ (భద్రత) ఏ.వి.ఎన్.రెడ్డి అవార్డును అందుకున్నారు.భద్రతా ప్రమాణాల అమలులో అత్యుత్తమ ప్రతిభ కనబరచడం, వినూత్న భద్రతా విధానాలను అనుసరించడం,సంస్థ కార్యకలాపాల్లో పటిష్ఠమైన భద్రతా సంస్కృతిని నిరంతరం ప్రోత్సహించడంలో ఎన్టీపీసీ తెలంగాణ చూపుతున్న నిబద్ధతకు ఈ పురస్కారం నిదర్శనంగా నిలిచింది.ఉద్యోగులు,సిబ్బందికి సురక్షితమైన పని వాతావరణాన్ని కల్పించేందుకు సంస్థ బృందం చేస్తున్న సమిష్టి కృషికి ఈ గుర్తింపు లభించింది.ఈ అవార్డు ఎన్టీపీసీ తెలంగాణకు గర్వకారణంగా నిలవడమే కాకుండా, "భద్రతే ప్రథమ ప్రాధాన్యం – ఎల్లప్పుడూ, అన్ని చోట్లా" అనే సూత్రానికి సంస్థ కట్టుబడి ఉందని మరోసారి చాటిచెప్పిందని అధికారులు తెలిపారు.



# ఐక్యత కోసమే దసరా ఆత్మీయ సమ్మేళనం

### మున్నూరుకాపులు రాజకీయంగా ఎదగాలి ధర్మపురి సంజయ్



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** మున్నూరుకాపుల ఐక్యత కోసమే దసరా ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసినట్లు తొలి మేయర్, మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షులు ధర్మపురి సంజయ్ అన్నారు. శుక్రవారం జిల్లా మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ధర్మపురి సంజయ్ దసరా పండగను పురస్కరించుకుని జిల్లా సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలాల నుండి మున్నూరుకాపులు విచ్చేశారు. పిల్లలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. మహిళలు, పురుషులకు, పిల్లలకు మ్యూజికల్ చైర్‌గేమ్ ఆడించారు. గెలిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ మున్నూరుకాపులు ఐక్యంగా ఉంటేనే అన్ని రంగాల్లో రాణించగలరని ఆలోచించి జిల్లా సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశామన్నారు. ఈ సమ్మేళనంతో పరిచయాలు పెరిగి, ఒకరికొకరు సహాయ సహకారాలు పెరుగుతాయన్నారు. మా నాన్న ధర్మపురి శ్రీనివాస్ సంఘం అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని, మున్నూరుకాపులందరిని ఒక తాటిపైకి తీసుకరావలని సంఘ భవనాలు నిర్మించామన్నారు. ఆయన ముందు చూపుతో మున్నూరుకాపులందరికి సహాయ సహకారాలందించారన్నారు. తాను జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన తర్వాత వనభోజనాలు ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో మొదటి సారి దసరా సందర్భంగా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమానికి ఎంతో మంది అహర్నిషలు శ్రమించారని వారందరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. మున్నూరుకాపులు జిల్లా నలుమూలాల నుంచి విచ్చేసిన అందరికి హృదయ పూర్వక నమస్కారాలు, దసరా శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. మున్నూరుకాపుల అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూఉ ంటాయన్నారు. ఈ సమ్మేళనం జిల్లా నలుమూలాల వ్యాప్తిం చెందేలా చేసి సహకరించిన వారికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేశ్వర్, దారం సాయిలు, కోశాధికారి ధర్మపురి సురేందర్, బంటు రాజయ్య, ఆకుల రమేష్, అర్జున్, ప్రకాష్, సంతోష్, లింబాద్రి, గంగాధర్, ప్రతాపరుద్ర, కిరణ్, జగదీష్, రవికుమార్, పోతన్న, రాజేందర్, సాయిలు, శ్రీనివాస్, శ్రీనివాస్, సంతోష్, శరత్, కిషోర్, హన్మాండ్లు, బాబురావు, కిషన్‌రెడ్డి, శ్రీనివాస్, లక్ష్మి నారాయణ, సాయన్న, శ్రీకాంత్, నర్సయ్య, గోవిందరాజు, ప్రేమ్, శేఖర్, కర్క రమేష్, శ్రీకాంత్, శ్రీనివాస్, భూమేష్, సభ్యులు, మున్నూరుకాపులు పాల్గొన్నారు.

**ఆటలలో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం :** ఆత్మీయ సమ్మేళనంలో ఆటల పోటీలో గెలుపొందిన ఆకుల చాణక్య, కొండశ్రీమాన్, సూదం లక్ష్మి, రజిని, ప్రేమ్‌లతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ చాటిన అందరికి ధర్మపురి సంజయ్ మున్నూరుకాపు సంఘ సభ్యులు బహుమతులు ప్రధానం చేశారు.

# ప్రత్యామ్నాయ పంటలసాగు శ్రేయస్కరం



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ఎల్‌నినో కారణంగా ఏర్పడిన ప్రస్తుత ప్రతికూల పరిస్థితుల్లో వరికి బదులుగా రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయటం ఎంతో శ్రేయస్కరమని అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావులు సూచించారు. ఎల్‌నిరో ప్రభావం నేపథ్యంలో రైతులకు వాస్తవ పరిస్థితులను తెలియజేసేందుకు వీలుగా శుక్రవారం బోధన్ నియోజకవర్గానికి సంబంధించి బోధన్ పట్టణంలోని లయన్స్ క్లబ్ హాల్‌లో బాన్సువాడ నియోజకవర్గానికి సంబంధించి వర్నిలోని సీడీసీ భవనంలో అవగాహన సదస్సులు నిర్వమించి సంబంధిత శాఖల అధికారులతో పాల్గొని ఎల్‌నినో దృష్ట్యా రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీటి లభ్యతను బట్టి పంటల సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని, తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటలకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. ప్రతి నీటి బొట్టును సమర్థవంతంగా వినియోగించుకుంటూ నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని, అందుబాటులోని నీటి వనరులకనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని రైతులకు సూచించారు. వరి సాగు చేస్తే సాగునీటి ఇబ్బందులు తలెత్తే అవకాశముంటుందన్నారు. సదస్సులలో బోధన్ ఆర్డీ విజయకుమారి, జడ్పీ సీఈఓ సాయగౌడ్, డీఆర్డీఓ సాయన్న, జిల్లా వ్యవసాయాధికారి వీరస్వామి, డీఎస్ఓ శ్రీకాంత్, జిల్లా సివిల్ సప్లయి డిఎం ప్రవీన్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్‌రావు, పశు సంవర్ధక, ఉద్యానవన, విద్యుత్, భూగర్భజలాలు, నీటిపారుదల, గ్రామీణ నీటి సరఫరా, మిషన్ భగీరథ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## యాసంగిలో ఆరుతడి పంటలకే ప్రాధాన్యం

### వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు మనోహర్

**ప్రజాపక్షం / కాగజ్ నగర్:** రైతులు భూసార పరిరక్షణతో పాటు తక్కువ నీటితో అధిక దిగుబడులు ఇచ్చే శాస్త్రీయ సాగు పద్ధతులు పాటించాలని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు మనోహర్ సూచించారు. కాగజ్ నగర్ మండలం మోసం గ్రామ పంచాయతీలో ఖేత్ బచావో అభియాన్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో యాసంగిలో నీరు, విద్యుత్ కొరత ఉండే అవకాశం ఉన్నందున శనగ, మినుము, జొన్న, మొక్కజొన్న, పెసర, కూరగాయల వంటి ఆరుతడి పంటలు సాగు చేయాలని కోరారు. సాయిల్ హెల్త్ కార్డుల ఆధారంగా ఎరువులు వాడి పెట్టుబడి తగ్గించుకోవాలని, ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ ఎరువుల వాడకం, సస్యరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. పంట అవశేషాలను కాల్చకుండా భూమిలో కలియదున్నాలని చెప్పారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ, సర్పంచ్ పద్మ వసంత్ రావు, వ్యవసాయ విస్తరణ అధికారి రహమాన్, ఆత్మ ఎటిఎం శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.



## పిల్లలందరికీ టీకాలు వేయించాలి

### డిఎంహెచ్ఒ నరేందర్ రాథోడ్

**ప్రజాపక్షం / మందమర్రి:** జిల్లాలో అర్హులైన పిల్లలందరికీ సంపూర్ణ వ్యాక్సినేషన్ అందించడమే లక్ష్యంగా క్యాచ్‌అప్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డిఎంహెచ్ఒ) నరేందర్ రాథోడ్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం మందమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్‌సి), ఊరిలోని ఆయుష్మాన్ ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించి వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఒ మాట్లాడుతూ ఈ నెల 23 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించే ప్రత్యేక టీకాల కార్యక్రమంలో ఏ ఒక్క చిన్నారి తప్పిపోకుండా చూడాలని స్పష్టం చేశారు. ఆరోగ్య కార్యకర్తలు గ్రామాల్లో టీకాలు తీసుకోని పిల్లల వివరాలు ముందుగానే సేకరించి ప్రత్యేక జాబితాలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. సకాలంలో టీకాలు వేయించడంపై తల్లిదండ్రులకు విస్తృత అవగాహన కల్పించాలని, ప్రతిరోజూ వివరాలు పక్కాగా నమోదు చేయాలని ఆదేశించారు.

## వాల్టా చట్టంపై అవగాహన కల్పించాలి



**ప్రజాపక్షం/నేరడిగొండ:** భూగర్భ జలాలు, పర్యావరణ పరిరక్షణ కోసం తెచ్చిన వాల్టా చట్టంపై గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కొరవడింది. అధికారుల అనుమతి లేకుండా ఇష్టారీతిన బోర్లు తవ్వుతుండటంతో నీటి మట్టం పడిపోయి భవిష్యత్తులో తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడే ప్రమాదం ఉందని మేధావులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీల పరిధిలో వాల్టా చట్టం నిబంధనలపై అధికారులు ప్రత్యేక అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## ఆరుతడి పంటలపై అధికారుల అవగాహన



**ప్రజాపక్షం/మాక్లూర్ :** మండలంలోని బోర్గాం(కె) గ్రామంలో మండల వ్యవసాయాధికారిని పద్మ ఆధ్వర్యంలో రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పించారు. తక్కువ నీటి లభ్యత, కరెంట్ కొరత ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలను సాగు చేయాలని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులతో ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు తగ్గడంతో, వ్యవసాయశాఖ బోర్గాం(కె) గ్రామాల్లోని రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించింది. సాగు చేస్తే నీరు సరిపోక నష్టపోయే ప్రమాదముందని, అందుకే ఆరుతడి పంటలైన మొక్కజొన్న, జొన్న, నువ్వులు, వేరుశెనగ, కూరగాయలు లాంటివి సాగు చేసుకోవాలని రైతులకు సూచించారు. దీంతో పంట మార్పిడి జరిగి భూసారం పెరుగుతుంది, రైతులకు ఉపయోగపడేలా తక్కువ నీటిలో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలను ఇచ్చే ప్రముఖ ఆరుతడి పంటలు సాగు చేయాలని రైతులను కోరారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారులు, రైతులు పాల్గొన్నారు.

## మోర్తాడ్‌లో ప్రారంభమైన కోతలు కానరాని కొనుగోలు కేంద్రాలు

**ప్రజాపక్షం/మోర్తాడ్ :** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో వరి కోతలు ప్రారంభమై వారం రోజులు అవుతున్నప్పటికీ ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలు మాత్రం లేవని స్థానిక రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు ముందుకొచ్చి తూకం వేయటం లేదని దీంతో వరి కోతలు చేసిన రైతులు ప్రైవేట్ వ్యాపారవేత్తలకు ధాన్యాన్ని అమ్ముకుంటున్నారని స్థానిక రైతులు తెలిపారు. రైతులు వరి కోతలు ప్రారంభించటానికి ముందుగానే ప్రభుత్వం దాదాపుగా గత 20 రోజుల కంటే ముందుగానే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినప్పటికీ ప్రస్తుతం రైతులు వరి కోతలు చేసి నేరుగా గ్రామంలోని క్రికెట్ గ్రౌండ్‌కు రైతులు ధాన్యాన్ని తీసుకవస్తున్నప్పటికీ ఇక్కడ ధాన్యాన్ని తూకం వేయడానికి వరి కొనుగోలు కేంద్రాలు లేవని దీంతో రైతులు ప్రైవేట్ వ్యాపారస్తులకు ధాన్యాన్ని అమ్ముకుంటున్నారు. రైతులు ప్రైవేట్ వ్యాపారస్తులకు ధాన్యాన్ని అమ్ముకుంటున్న విషయం అధికారులకు తెలిసినప్పటికీ వరి కొనుగోలు కేంద్రాలుతెరుచుకోవటం లేదు. ప్రైవేట్ వ్యాపారస్తులు రైతుల వద్ద పచ్చిగా ఉన్న ధాన్యాన్ని సైతం ప్రభుత్వం చెప్పిన ధర కంటే ఎక్కువ ధర పెట్టి ధాన్యాన్ని సైతం కొనుగోలు చేస్తున్నారు.

# 25న చలో హైదరాబాద్ మహాధర్నాను జయప్రదం చేయాలి

## సియుసి జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** అక్టోబర్ 25న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు పిలుపునిచ్చారు.ఈ మహాధర్నా పోస్టర్‌ను శుక్రవారం సుల్తానాబాద్ హమాలీ కార్మిక భవన్‌లో రైస్ మిల్లు హమాలీ కార్మికులతో కలిసి ముత్యంరావు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని,కనీస వేతనాన్ని నెలకు రూ.42 వేలుగా నిర్ణయించాలని, కార్మికులకు సామాజిక భద్రత, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.అలాగే గత ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలోని రైస్ మిల్లు కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు.ఈ డిమాండ్ల సాధన కోసం అక్టోబర్ 25న జరిగే మహాధర్నాలో రైస్ మిల్లు ఆపరేటర్లు, గుమస్తాలు,లారీ డ్రైవర్లు, హమాలీ కార్మికులు, మహిళా కూలీలు తదితర పారిశ్రామిక కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్య,పెద్దపల్లి జిల్లా మున్సిపల్ సంఘం కార్యదర్శి సావనపల్లి వెంకటస్వామి,సుల్తానాబాద్ మండల నాయకుడు మాతంగి రాజమల్లు, రైస్ మిల్లు ఆపరేటర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నౌండ్ల బ్రహ్మాచారి,హమాలీ సంఘం అధ్యక్షుడు మీనుగు రాజు, ఉపాధ్యక్షులు కంకణాల కొమురయ్య,సారయ్య,రాజయ్య,సదయ్య,నరేష్,రైస్ మిల్లు ఆపరేటర్లు విలాస్,స్వామి,తిరుపతి, ప్రసాద్, లక్ష్మ ణ్,వెంకటేష్,శంకర్,రవి,మహేందర్,రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

# బాలికపై లైంగిక వేధింపుల కేసులో నిందితుడికి జైలు శిక్ష, జరిమానా

**ప్రజాపక్షం/నిజామాబాద్:** బాలికపై లైంగిక వేధింపులకు సంబంధించిన కేసులో నిందితుడికి గౌరవనీయ ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ జడ్జి శ్రీ దుర్గాప్రసాద్ గారు జైలు శిక్షతో పాటు జరిమానా విధించారు.వివరాల్లోకి వెళితే, 2021 సెప్టెంబర్‌లో నిజామాబాద్‌లోని కోటగల్లి ప్రాంతంలో ఐదేళ్ల బాలికపై నిందితుడు మాచా రవీంద్రనాథ్ అసభ్యంగా ప్రవర్తించి, లైంగిక వేధింపులకు పాల్పడినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు క్రైం నంబర్ 236/2021గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ కేసులో భారతీయ శిక్షాస్మృతి (ఐపిసి) సెక్షన్ 354 కింద నిందితుడికి 5 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.10,000 జరిమానా, అలాగే పిఒసిఎస్ఒ చట్టంలోని సెక్షన్ 9 కింద 7 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధిస్తూ గౌరవనీయ ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ జడ్జి శ్రీ దుర్గాప్రసాద్ గారు తీర్పు వెలువరించారు.బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, బాధితులకు న్యాయం జరిగేలా పోలీసులు కృషి చేస్తారని ఈ సందర్భంగా తెలియజేయడమైనది.

# ఓటు హక్కుపై అవగాహన ఏది?

**ప్రజాపక్షం/నెక్కొండ:** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైన ఆయుధం, కానీ పట్టభద్రుల ఓటరు నమోదుపై అవగాహన లేకపోవడం, ఓటు వేసే విధానంపై సరైన సమాచారం లేకపోవడం ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రశ్నార్థకంగా మారుతోంది. గత ఎన్నికలలో ఓట్లు చెల్లకపోవడం వంటి పరిస్థితులు ఎదురైనా నేపథ్యంలో ఈసారి అలాంటి తప్పులు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందిఓటు వేయడం హక్కు...ఆ ఓటు చెల్లుబాటయ్యేలా వేయడం బాధ్యత. గతంలో జరిగిన పొరపాట్ల నుండి పాఠాలు నేర్చుకుని, ఈసారి ఒక్క ఓటు కూడా అవగాహన లోపంతో వృథా కాకుండా రాజకీయ పక్షాలు, అధికారులు, పట్టభద్రులు సమిష్టిగా కృషి చేయాలి. ప్రజాస్వామ్య విలువను కాపాడడానికి అవగాహనే తొలి అడుగు కావాలి.

# భూ రీసర్వే పనులను పరిశీలించిన ఆర్డీఓ ,తహశీల్దార్



**ప్రజాపక్షం/ వరంగల్:** వరంగల్ జిల్లాలో భూ రీసర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేందుకు రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పనుల పురోగతిని పరిశీలిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం వరంగల్ ఆర్డీఓ సుమ, వరంగల్ తహశీల్దార్ శ్రీకాంత్‌లు కొత్తపేట గ్రామాన్ని సందర్శించి అక్కడ చేపడుతున్న భూరీ సర్వే పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో రీసర్వే ప్రక్రియ కొనసాగుతున్న తీరును, ఇప్పటివరకు చేపట్టిన పనుల పురోగతిని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి భూములకు సంబంధించిన వివరాల సేకరణ, భూ సరిహద్దుల గుర్తింపు, రీసర్వేకు సంబంధించిన ఇతర అంశాలను ప్రస్తుత పరిస్థితిని రైతుల నుంచి తెలుసుకున్నారు. భూ రీసర్వే ద్వారా భూముల వివరాలను స్పష్టంగా నమోదు చేయడంతో పాటు భూ సరిహద్దుల విషయంలో పారదర్శకతను పెంపొందించేందుకు అవకాశం ఉంటుంది. భూ రికార్డుల్లో స్పష్టత తీసుకురావడం, భవిష్యత్తులో భూ సంబంధిత వివాదాలకు అవకాశం లేకుండా చూడటం ఈ ప్రక్రియ ప్రధాన లక్ష్యమన్నారు. ఈ రిసర్వేలో ఆర్డీవో వెంట రెవెన్యూ, లాడ్ సర్వే రికార్డ్స్ అధికారులు, సర్వేయర్లు రైతులు ఉన్నారు.

# ఎంఎల్‌సి ఎన్నికలకు బిఆర్ఎస్ సన్నద్ధం

## నర్సంపేట, భూపాలపల్లి ఇన్‌చార్జులుగా పోచంపల్లి, రామస్వామి నాయక్

**ప్రజాపక్షం/ఖానాపురం:** పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గాల వారీగా ముఖ్య నేతలకు బాధ్యతలు అప్పగించింది. నర్సంపేట నియోజకవర్గ ఇన్‌చార్జిగా పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డిని, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జిగా మాజీ ఓడిసిఎంఎస్ చైర్మన్ గుగులోత్ రామస్వామి నాయక్‌ను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నియమించారు. ఎంఎల్‌షి ఎన్నికల్లో పార్టీ శ్రేణులను సమన్వయం చేయడం, పట్టభద్రులను కలిసి ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించడం, ఎన్నికల ప్రచారాన్ని పటిష్టంగా నిర్వహించడం వంటి బాధ్యతలను వీరికి అప్పగించారు. నియోజకవర్గాల పరిధిలోని గ్రామాలు, తండాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికల వ్యూహాలను అమలు చేయాలని కెటిఆర్ సూచించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ నియామకాలపై బిఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/రాయపర్తి:** ఉచిత కంటి వైద్య శిభిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ రాపాక పద్మబ్రహ్మాచారి అన్నారు. శుక్రవారం మండలంలోని కాట్రపల్లి గ్రామంలోని గ్రామ పంచాయతీ ఆవరణంలో హన్మకొండ శరత్ మాక్స్ విజయ్ ఐ హాస్పటల్ వారిచే ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిభిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా 60 మందికి కంటి పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేందర్, రాపాక ప్రశాంత్, పాల్గొన్నారు.

# కరువును ఎదుర్కోవడానికి రైతాంగాన్ని సమన్వయం చేసుకోవాలి

## రైతు సంఘం మండల కార్యదర్శి మామిండ్ల అయిలయ్య



**ప్రజాపక్షం/ నల్లబెల్లి:** ఎల్ నినో వలన ఏర్పడిన కరువు పరిస్థితులతో రైతాంగం వేసిన ఆహార వాణిజ్య పంటల విస్తీర్ణం తగ్గినప్పటికీ, ఇతర పంటలతో పోల్చితే ఇప్పటివరకు పత్తి కొంత దిగుబడి ఉన్నప్పటికీ ఓవరాల్ గా రైతాంగం పరిస్థితి అయోమయంలో పడిందనీ రైతు సంఘం మండల కార్యదర్శి మామిండ్ల పెద్ద ఐలయ్య అన్నారు. బిసి హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి, జిల్లా సహాయ కార్యదర్శి చీకటి ప్రకాష్, మండల కార్యదర్శి కడియాల క్రాంతి కుమార్, సిపిఐ మండల కార్యదర్శి పరికి కోర్నేలులతో కలిసి నల్లబెల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అయిలయ్య మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులలో వేసిన వరిపైర్లు సాగునీరు అందకపోవడంతో మచ్చింపుల శివారు లెంకపెల్లి రైతులు సోనబోయిన సుధాకర్ కు చెందిన ఆరుఎకరాలు, గడల చేరాలు నాలుగు ఎకరాలు, గడల మల్లయ్య ఎకరం, గాదం రవి ఎకరం, నానెబోయిన రాజాలు ఎకరం, గాదం శంకర్ ఎకరం సర్వెనెంబర్లు 441438 లలో ఉన్న 12 ఎకరాల వరి పైరు పొట్టకు వచ్చి నీరు అందక ఎండిపోయిందన్నారు. బోర్లు బావులు కింద వేసిన వారి పైర్లు మాత్రమే కొంత ఆశాజనకంగా ఉన్నాయన్నారు. మచ్చింపుల మాటులో మోటార్ల ద్వారా నీళ్ళు పంపింగ్ చేద్దామన్నా మాటులో కూడా భూగర్భ జలాలు అడుగంటి పోయాయన్నారు. ఎకరానికి ఒక్కంటికి ఇప్పటివరకు రూ. 25 వేల చొప్పున పెట్టుబడి ఖర్చులు అయ్యాయనీ రైతులు వాపోయారన్నారు. సాగునీటితో పాటు తాగునీరు, పశుగ్రాసం వంటి సమస్యలను అధిగమించడానికి ప్రభుత్వం, సంబంధిత అధికారులు రైతాంగాన్ని సమన్వయం చేస్తూనే , బ్యాంకు, సహకార సంస్థల ద్వారా ఋణాలను సరళతరం చేయాలన్నారు. ప్రభుత్వం చెప్పిన విధంగా ఋణమాఫీ అందరికీ కాకపోవడంతో మండలంలో వందలాది మంది రైతులకు లీగల్ నోటీసులు పంపించారన్నారు. ఈ ఋణాలను మొత్తం మాఫీ చేయాలన్నారు.

# భువనేశ్వర్‌లో జాతీయ పట్టణ సదస్సుకు కమిషనర్ వెంకన్న

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** ఒడిశా రాష్ట్రం భువనేశ్వర్‌లో అక్టోబర్ 24, 25 తేదీల్లో నిర్వహించనున్న 2వ జాతీయ పట్టణ సదస్సు 2026 కు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి వెంకన్న హాజరుకానున్నారు. రాష్ట్ర మున్సిపల్ పరిపాలన శాఖ కమిషనర్, డైరెక్టర్ డాక్టర్ టి శ్రీదేవి ఆయనను సదస్సుకు నామినేట్ చేశారు. ఈ సదస్సులో తెలంగాణలోని వివిధ మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు, ఇతర అధికారులు పాల్గొననున్నారు. పట్టణాభివృద్ధి, నీటి నిర్వహణ, వ్యర్థాల నియంత్రణ, మౌళిక సదుపాయాలు, మెరుగైన పౌర సేవలపై జరిగే చర్చలు వరంగల్ నగర అభివృద్ధికి ఉపయోగపడనున్నాయి.

# మృతుడి కుటుంబానికి ఆర్యవైశ్య సంఘం పరామర్శ

**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ మండలం అలంకానిపేట గ్రామానికి చెందిన సూరం వెంకట్రామ్ నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ నేపథ్యంలో నెక్కొండ మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆయన స్వగృహానికి వెళ్ళి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుమారులు సూరం దామోదర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి రాజుతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి సం తాపం వ్యక్తం చేశారు.

# పట్టభద్రుల ఓటరు నమోదుపై కాంగ్రెస్ అవగాహన

**ప్రజాపక్షం/ఖానాపురం:** వరంగల్..ఖమ్మం..నల్గొండ పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఇందులో భాగంగా శుక్రవారం ఖానాపురం మండలం మనుబోతులగడ్డ గ్రామంలో ఏఎంసి వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, మండల కోఆర్డినేటర్ కోడి మల్లేష్ ఆధ్వర్యంలో ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు. పట్టభద్రులు, కాంగ్రెస్ కార్యకర్తలు, యువజన నాయకులు ఈ ప్రక్రియలో చురుగ్గా పాల్గొని అర్హులకు అవగాహన కల్పించాలని కోరారుఎంఎల్‌సి కోఆర్డినేటర్ కోడి మల్లేష్, వార్డు సభ్యుడు చలిగంటి మల్లేష్, సొసైటీ డైరెక్టర్ వెంకన్న, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కమాలుద్దీన్, గ్రామ కోఆర్డినేటర్ తేజావత్ మీట్యా, ఎద్దు మహేందర్, ఆబోతు రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్‌లను బిసిఏలో కలపొద్దు

**ప్రజాపక్షం/ నర్సంపేట :** ముదిరాజ్‌లను బిసి ఏలో కలపొద్దని గంగపుత్ర సంఘం జిల్లా నాయకులు అంకాలసాంబయ్య,మల్లికార్జున్, శ్రీనివాస్, జీజుల సాగర్‌లు డిమాండ్ చేశారు. పట్టణ గంగపుత్ర సంఘం నర్సంపేట నందు శుక్రవారం అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా గురువారం తెలంగాణ రాష్ట ముఖ్యమంత్రి ప్రకటించిన బీసీ ఏ కులాలలలో ముదిరాజులను కలుపడం కోసం ప్రయత్నం చేస్తున్నాం అనే ప్రకటనను గంగపుత్రులు తీవ్రంగా ఖండించారు. బిసి ఏ లోని 57 కులాలలకు ద్రోహం చేయడాన్ని వ్యతిరేకించారు. తక్షణమే ప్రభుత్వం ఈ చర్యను విరమి చూసుకోవాలి అని లేకపోతే రాష్ట వ్యాప్తంగా బిసి ఏ కులాలు తమ ఉనికి కాపాడుకోవటానికి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యంచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కపరబోయిన రమేష్, చెన్నబోయిన రామదాసు, వీరస్వామి, దుర్గస్వామి, ఎర్రబోయిన రాజశేఖర్, ప్రశాంత్, ఎర్రబోయిన కిషన్ పాల్గొన్నారు

